# ప్రేమపూజ

రచన ;
" మూర్తిశ్రీ "

అప్పుడప్పుడూ నా గురించి వినే కొన్ని విషయాలు ఎంతవరకు యథార్థాలో అని ఆలోచించటానికే అసహ్యమనిపించేది. వెంటనే ఆమె నాలోని నైర్మల్యాన్ని తలచుకొని తన ఆలోచనా పరంపరలను అడ్డుకునేది, జీవిత పథంలో కాలిడింది మొదలుగా రాధతోడిదే లోకంగా భావించే నాకు అలాంటి అపనిందలు ఆపాదించడం తనలోని లోటుగా ఎంచేది. అయినా మనస్సు నిలిస్తేగా! అనుమానాలను బలపరచడానికో అన్నట్లు ఆరోజు నేను పోస్టు చేయవలసిన కవరు ఒకటి డ్రాయరు పైనే మరచి ఆఫీసుకు వెళ్ళాను. ఏదో అవసరంతో డ్రాయరు దరికి వెళ్ళిన రాధకి కవరుపై అడ్రసు చూడగానే భ్రమ వచ్చినంతపని అయింది. ఎంత ఆతురతతో దానిలోని విషయాన్నంతా సాంగోపాంగముగా చదవవలెనని ఎత్తిందో, అంత తొందరగా అయిష్టతతో దాన్ని చదవకుండానే పారవేసింది డ్రాయరుపైన. దాన్ని ముట్టుకోటానికి గూడ రాధ మనస్సంగీకరించలేదు. అలాగే కుర్చీలో కూలబడింది. ఒకవైపు హృదయం దహించుకుపోతూంది. ఎదురుగా వున్న నా ఫోటో తన్నవమానించినట్లుగా కన్పించింది. మెల్లగా రాధ చేతులు కవరును అందుకున్నాయి. దీర్ఘనిశ్వాసాలు వాటంతటఅవే వరుసగా ఊపిరాడవవ్వడం లేదు. గుండె బరువుతో ఒక్కొక్క అక్షరాన్ని చదవడం మొదలెట్టింది. ఆమె సతీత్వానికి కలిగిన అవమానాన్ని తలంచుకునేకొద్దీ, తనలోని లోటును అర్థం చేసుకోలేక తల్లడిల్లిపోయింది. ఆమె హృదయంలో ములుకు పోటు లాగా గాయపరచిందల్లా అందులోని ఒకే ఒక వాక్యం. దానినే మాటిబూటికీ వల్లించడం కోపంతో ఏడ్వడం 'లక్ష్మీ! నిన్నెలా మరువగలను?. అసలు నే నెందుకు మరచిపోయానని నీవనుకొంటున్నావు!' అనేవాక్యంలోని పరమార్థాన్ని గ్రహించిన రాధ ఏడ్వకుండా ఎలా వుండగలదు ?

*   *   *

నేను ఆఫీసునుండి తిరిగి వచ్చాను ఆఫీసులో ఉన్నంతసేపు మనసంతా డ్రాయరుపైన ఉన్న కవరు మీదనే పనిచేసి ఉంది. అందులో ఆశ్చర్యమేముంది. రాధ ఎక్కడ చూసిపోతుందో అనే భయం అలాచేసి ఉంటుంది. నా సంసారంలో తుఫాను రేగడానికి ఏమాత్రం యిష్టపడేవాణ్ని కాదు. రాధనికూడా అలానే చూచేవాణ్ని అందువల్లే ఆ అనురాగం ఆటంకం లేకుండా సాఫీగా సాగిపోతూంది.


రాధ నాగురించి యీమధ్య కొన్ని కబుర్లు విన్నదిగాని అవన్నీ గాలివే అనుకొని ఒక్కనాడైనా నన్ను అడుగలేదు నాపై వుండే అను

రాగం, నమ్మకం, వాత్సల్యాలు ఆమె నలా చేశాయి. అందుకే యీరోజు నేను వ్రాసింది కండ్లతో చూచినా తనకు కోపం వచ్చినా, దుఃఖం వచ్చినా అన్నిటిని దిగమ్రింగి ఎప్పటి లాగే మెలగగల్గింది. నేను చిరాకుగా వుండడానికి ఆమె ఎప్పుడూ సహించేదికాదు. నా ఆమోద అప్యాయతలనే తను సదా ఆశించేది.

ఇంటికి రాగానే చిరునవ్వులొలికే రాధను చూడగానే నాహృదయభారం సడలిపోయింది. రాధ తనలో కల్గిన ఏభావాన్నైనా పట్టుమని పట్టివ్వనీయదు. దానిచాయలైనా ఆమెలో ఎక్కడా పొడసూపనీయదు. అందువల్లే నేను నింపాదిగా వుండగల్గాను. మెల్లగా డ్రాయరు వద్దకు వెళ్ళి ఆ కవరును గుప్త పరచాను. యధావిధంగానే రాధకు కబుర్లు చెప్పడం జరిగిపోయింది.

ఆరాత్రంతా జాగరణలో అమె ఆలోచనంతా ఆ వాక్యంమీదనే నేను ఎన్నిసార్లిలా రాధకి చెప్పలేదు. 'రాధా నా జీవితమంతా నీవే నీవులేనిదే నా జీవితంలో ఆశారేఖ అంటూ ఎక్కడా పొడసూపదు' యిలాంటివే ఎన్నో ఆమె చెవులతో విన్నది. ఏ వాక్యం వల్లించి. వల్లించి ఏడ్చిందో యిప్పు డావాక్యాన్నే తర్కించడం మొదలెట్టింది. అందులో యిమిడివున్నదల్లా నాలోని బలహీనమైన మనస్తత్వం తప్ప మరోటి కన్పించలా అయినా యిలా ఎంతకాలంనుండి జరుగుతుందో నేను యిలా ఎందుకు చేస్తున్నానో ఊహించలేకపోయింది. ఇంకా ఎంతమందికిలాంటి మాటలు చెప్పి, ఎందరి ప్రేమకు పాత్రుడవుతున్నానో అనే ఆలోచన యిప్పుడు రాధను బాధిస్తూంది. ఇంతకుముందెప్పుడూ యిలాంటివి ఆమె చెవిని గాని, కంటనగాని పడలేదు. ఎప్పుడైనా అడపా దడపా విన్నా నమ్మలేదు. ఇప్పుడిక నమ్మకుండా ఎలా వుండగలదు? అమెదృష్టంతా ఒక్కసారిగా ఆ 'లక్ష్మి' పైకి పోయింది. 'ఆమె


మా ఖాతాదారులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు ఈ మహత్తర
మైన దీపావళి శుభసమయములో నా హృదయపూర్వకమైన
అభినందనములు !!



దయచేసి మీ ఆభరణాలను

జ్యోతి, సన్‌బ్రైట్, & అప్పోలో స్టార్

వజ్రములతోనే అలంకరించండి.

వివరములకు;

కె. అలగి మనవాలన్ శెట్టి

తపాలు పెట్టె నెం. 411 :;: తిరుచిరాపల్లి-8.

కూడా నాలాంటిదేమో? పోనీ నాకు భార్య వున్నదని తెలుసుగా. ఇలా ఎందుకు జరగ నివ్వాలి? పైగా తాను పసిపిల్ల కాదే! భార్య వుండగా తానలా చొరవచేసుకోడానికి ఎందుకు అవకాశాన్ని కల్పించుకోవాలి? ఒక్కనాడైనా నన్నుగురించి ఆలోచించిందో లేదో!' ఇలాంటి ఆలోచనలతోనే భళ్ళున తెల్లవారింది.

'రాధా! చూడు నేనీరోజు హైదరాబాద్ వెళ్ళవలసి ఉంది గొప్ప బహిరంగసభలో పాల్గొనాలి ఆహ్వానాలు వచ్చాయి. ఇది మన పత్రికలో ప్రచురించేందుకు వెళ్ళవలసిన కార్యం కాబట్టి రేపుకూడా అచ్చటనే వుండవలసి వస్తుంది. ఇంట్లో జాగ్రత్తగావుండు' అన్నాను.

విస్సన్న చెప్పిందే వేదంగా అందుకు రాధ సమ్మతించింది.

''ఏదండీ మీరు వెళ్లివచ్చిన ఆ మహా సభనుగూర్చి ఒక్క ముక్కకూడా మచ్చుకైనా కానరాదేం?'' అన్నది నేను తిరిగి రాగానే పాపం! ఆమెకేమి తెలుసునేను లక్ష్మిని కలుసుకోవడానికి ఆమె యిచ్చిన టెలిగ్రాం నన్నలా యీడ్చుకెళ్లిందని అయినా నేను తడుముకోకుండానే అది పోస్టుపోన్ అయిందని జవాబిచ్చాను. మరునాడు వుండడానికికూడా కారణాన్ని స్వయంగానే కల్పించుకున్నాను. ఆవూర్లోవున్న ఒక మిత్రుని అడ్డంపెట్టుకుని. అంతా నిజమేనని నమ్మింది రాధ.

నేను యింట్లోలేని సమయంలో నాకు ఓ లేఖ వచ్చింది అది నాకు ''లక్ష్మి'' వ్రాసిందే. అంతటిలో హైదరాబాద్ ప్రయాణంలోని నిగూఢత అర్థమయింది. ఆ సమయంలో కన్నీరు కార్చడం తప్పితే ఏమీచేయలేకపోయింది. నన్ను చూడగానే అన్నిటినీ మరచిపోయింది. సంతోషంగానే కనబడింది. జాబువచ్చిందని మాత్రం చెప్పింది. అంతకు మించి ఒక్కమాట కూడా నన్ను అనలేకపోయింది. నేను ఆమెపట్ల చూపే ఉదాత్తత ప్రేమ ఫలితమే ఆమెనిలా చేస్తుంది. అయినా నేను చేస్తున్న అవమానానికి కించపడుతుంది. భావిలో ఆమె సంసారానికెలాంటి యిక్కట్టులు సంభవించగలవో అని తల్లడిల్లిపోయేది. నన్ను అలాంటి నడవడినుండి విముఖునిగాచేయడానికి మార్గాన్వేషణ సాగిస్తూంది. ఇంతవరకు రాధ ఒక్కమాటైనా అనకపోవడంచేత అసలావిషయమే రాధకి తెలియదనే వుద్దేశంలో నేను నిరాటంకంగా ఉత్తర ప్రత్యుత్తరాలు నడపటం సాగించాను. రాధ తన అనుమానాన్ని ఏమాత్రం కనబరచినా నేనలా తయారయ్యేవాణ్ణి కాదూ ఆవిషయం రాధకి గట్టిగా తెలుసు. అదొక కారణంగానే ఆమె తన నోటిలో ఎలాంటి మందలింపు వాక్యాలు రానివ్వడానిక్కి యిష్టపడలేదు. చివరకు ఆమెకు తన శ్రమఫలించే మార్గం ఒక్కటే కన్పించిది. రాధకు కథలు వ్రాయడం నేర్పాను ఏవో చిన్నచిన్నవి అప్పుడప్పుడూ వ్రాస్తూవుండేది. ఇప్పుడది ఆమెకు

ఎంతైనా సహాయకారికా గల్గింది. తీరికగా కూర్చుని ఆమె ఉద్దేశాన్ని, నాపాత్రను అందులో పొందు పరుస్తూ వ్రాసింది.

"ఏమండీ! ఈ వేళ ఓ కథ వ్రాశాను. సవరణలు చేసిపెట్టండి. ప్రకటనకు పంపుదాం అన్నది రాధ."

ఇంతకుముందు కూడా యిలానే జరుగుతూండేది. ఆ రాత్రి కథ చదవటం ప్రారంభించాను. నాకు ఆశ్చర్యంవేసింది. కంగారు పడ్డాను.

"ఏమిటీ రాధా! ఎందుకిలాంటి అనుమానంవచ్చింది?" అన్నాను బుజాలు తడుముకున్న సామెతగా.

"ఎందుకంటా రేమిటి? ప్రపంచంలో లేనిది. సంఘంలో జరగనిది మానవులు చేయనిదీ కాదుగా! అమాయికంగా వుండేది ఎందరు భార్యల్ని లామభ్య పెట్టుంటారో అదంతా ఆ మగవాఁకే తెలుసు. ఆడవారుకదా అని వారి అసహాయస్థితిని ఉపయోగించుకొని మగ




వారు చేసే యిలాంటి అవమానాలకు, మోసాలకు, యిల్లాలు, ఎలా అలమటించిపోయేది. లోలోన ఎంత కృశించిపోయేది వాళ్లకెలా తెలుస్తుంది. ప్రేమించి పూజించే భార్యకేగా యిలాంటి అపచారంచేస్తారు! అంత కఠిన హృదయం తృటిలో తెచ్చిపెట్టుకొనే మార్పు యివన్ని ఎలాచేస్తుంటారో?'' అని ఆమె యింకా ఏమో ఆవేశంలో అనబోతూంటే నేను అడ్డువచ్చి కూర్చీమీదనుంచి లేచి ప్రక్కనే పడుకొనివున్న రాధ ప్రక్కగా కూర్చొని ఆమె రెండుచేతులు పట్టుకొన్ని క్షమించమన్నట్లు. రాధ నవ్వింది.

''ఎందుకు కంగారుపడుతున్నారు? మీకేమైనా తగిలివచ్చిందా ఏమిటి? నేను కథ వ్రాయడమూ. మీరుకష్టం అనుభవించడమూనా? వ్రాయడమే తప్పయిందేమో'' అన్నది.

''లేదు రాధా! నాకు తెలుసునాకంటే ఎన్నోరెట్లు నీవు మంచిదానవు ఎవర్నివుద్దేశించి యిలా వ్రాశావో నాకు తెలుసు. జరిగిన దానికి క్షమించు. ఇకనా హృదయాన్ని ఎన్నడూ చేదరనీయను. ఆ జన్మాంతం మరచిపోనివిధంగానీ మంచి తనాన్ని బాటకున్నావు ఎంత బాధపడ్డావో! ఒక్కనాడైనా నీలోని ఆబాధను నేను చూడలేకపోయాను. నిజంగా దుర్మార్గుణ్ణి. నారాధను బాధపెట్టిన కఠినాత్ముణ్ణి అయినా నీకు కోపంరాదంటే నేనొకటి చెప్తా. ''లక్ష్మిలో నీలోవి లక్షణాలు ఎన్నోవున్నాయి. అందుకే కొంతవరకు నా హృదయాల్ని ఆమె పంచుకొ గల్గింది.'' అన్నాను రాధ నానోటికి తనచేయి అడ్డంపెట్టింది.

అది మొదలుగా నేను ''లక్ష్మి'' విషయం తలచినట్లే కన్పించదు. నన్ను సన్మార్గానికి త్రిప్పుకొన్నందుకు రాధ ఆనందానికి అంతే లేదు ''అనాధ లక్ష్మిని మరచిపోయారేం'' అనిమాత్రం ఎప్పుడైనా రాధ నవ్వుతూ అంటూ ఉండేది. నేను సిగ్గుతో ''అబ్బా! నన్నింక ఎత్తిపొడుపులతో చంపకు రాధా!'' అనగా రాధ ముఖం సంతోషంతో వికసించేది వెయ్యి కాండిల్సు బల్బులాగా.



అనుమపవారి 'ఎం.ఎల్.ఏ'లో ఒక దృశ్యం